# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.10-01-2024 బుధవారం** సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 08-01-2024. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/202- ది.15-12-2023 శుక్రవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/203- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను ది.18-10-2023న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.02-11-2023న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన సింగిల్ టెండరుదారు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింద పట్టిక నందు తెలుపబడినవి.

| వ. సెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | Sri Chilakala Durga Sai,<br>S/o. Ch.Chandra Sekhar,<br>A Block No.252,<br>Vambay Colony,<br>Vijayawada-520015.<br>Cell No.9052654099. | 10,84,906/- | 10,90,500/- | 10,90,000/- | 2,71,230/- |

శ్రీ చిలకల దుర్గాసాయి, S/o. చంద్ర శేఖర్, టెండరుదారుడు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.10,90,500/-లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.5,594/-లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీ చిలకల దుర్గాసాయి పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున వాంబే కాలనీ 'D' బ్లాక్ కళ్యాణమండపమును సంవత్సరమునకు రూ.10,90,500/-లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.1,96,290/-లతో కలిపి రూ.12,86,790/-లు చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-137179/2018 – E.No.32574)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.173, తేది.16-11-2023 నందు వాయిదా వేయడమైనది & స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.176, తేది.15-12-2023 నందు వాయిదా వేయడమైనది)***

3/204- ది.04-12-2023 న గల శ్రీ K.మహేష్ బాబు, పబ్లిక్ హెల్త్ వర్కర్ గారి అర్జీని చదవటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ, ప్రజారోగ్య విభాగము నందు శ్రీ K.మహేష్ బాబు, పబ్లిక్ హెల్త్ వర్కర్ గా ది.26-06-2019 నియమించబడి హెవీ డ్రైవింగ్ లైసెన్సు ఉన్నందున గత 4 సంవత్సరములుగా విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు In-charge Driver గా విధులు నిర్వహిస్తున్నానని తనకు డ్రైవరుగా పదోన్నతి కల్పించవలసినదిగా కోరియున్నాడు.

విజయవాడ నగర పాలక సంస్థలో 90 మంది డ్రైవర్ పోస్టులు మంజూరు కాబడియుండగా, ప్రస్తుతము 20మంది మాత్రమే డ్రైవర్లుగా పనిచేయుచున్నారు. మిగిలిన డ్రైవర్ పోస్టులు రిటైర్ మెంటు, ప్రమోషన్స్ మరియు చనిపోవుటచే ఖాళీలు ఏర్పడినవి.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ సర్వీసు రూల్స్ మరియు రూల్ 9 ఆఫ్ APLGS రూల్స్ ప్రకారం ఎవరైనా మూడు సంవత్సరములు పూర్తి చేసి, డ్రైవర్ పోస్టుకు అర్హత ఉన్న యెడల డ్రైవరుగా పదోన్నతి కల్పించవచ్చును. ప్రస్తుత విషయములో అర్జీదారుడైన శ్రీ K.మహేష్ బాబు, పబ్లిక్ హెల్త్ వర్కర్ గా 4 సంవత్సరములు సర్వీసు పూర్తి అయ్యినందునను మరియు Intermediate ఉత్తీర్ణత తో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్సు (with badge no.62915) పొంది యున్నాడు.

కావున, శ్రీ K.మహేష్ బాబు, పబ్లిక్ హెల్త్ వర్కర్ ని Trasfer of Service పై డ్రైవర్ గా పదోన్నతి ఇచ్చే విషయములో (పే స్కేలు రూ.27,500/- - రూ.87,480/-లు) తగు నిర్ణయం తీసుకొనుటకు గాను స్థాయి సంఘం వారిని కోరుచున్న ఈ ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్.11-121251/2023)

4/205- విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రి కొండపై భవాని దీక్షల విరమణ ది.03-01-2024 నుండి 07-01-2024 వరకు 5 రోజులపాటు నిర్వహించుచున్నామని డిప్యూటీ కలెక్టరు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి లేఖ నెం.ఆర్.సి.ఎఫ్1/5495/2023, తేది.28-11-2023 ద్వారా తెలియజేసినారు.

ది.09-12-2023న కమీషనరు ఆఫ్ పోలీస్ విజయవాడ వారు లేఖ నెం.సి.నెం.285-1/SB/S-7/2023 నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ వారు గత కొన్ని సంవత్సరములుగా భవాని దీక్షలు విరమణ సందర్భములో కాంట్రాక్టు కార్మికుల ద్వారా భవాని దీక్షల విరమణ సమయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించటం జరుగుచున్నది. కావున భవాని దీక్షలు విరమణకు ఒక రోజు ముందు మరియు విరమణ తరువాత రెండు రోజులు పాటు అనగా మొత్తం ఎనిమిది రోజుల పాటు అనగా ది.02-01-2024 నుండి 09-01-2024 వరకు మొత్తం ఎనిమిది రోజుల పాటు, వినాయకుడి గుడి నుండి కుమ్మరిపాలెం సెంటర్ వరకు మరియు అన్ని Ghats నందు పనిచేయుటకు రోజుకు రూ.500/- చొప్పున, 500 మంది వర్కర్లను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.7, తేది.17-1-2022 ప్రకారం అప్కాస్ వర్కర్లకు నెలకు రూ.15,000/-లుగా వేతనం చెల్లించుటకు జరుగుచున్నది. ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలిచి కాంట్రాక్టరు ద్వారా నియమించుటకు అందులకు అగు వ్యయం రూ.21,00,000/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షలు) మాత్రమే కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై (క్రమబద్ధీకరించుటకు) చేయుటకు స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(500 మంది వర్కర్లు x రూ.500/- చొప్పున x 8 రోజులు =రూ.20,00,000/- + 5% L.S. చార్జీలు 1,00,000/-) = రూ.21,00,000/-)

(ఆర్.సి.ఎఫ్.1-121211/2023)

5/206- విజయవాడ నగరంలోని ఇంద్రకీలాద్రి కొండపై భవాని దీక్షల విరమణ ది.03-01-2024 నుండి 07-01-2024 వరకు 5 రోజులపాటు నిర్వహించుచున్నామని డిప్యూటీ కలెక్టరు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారి లేఖ నెం.ఆర్.సి.ఎఫ్1/5495/2023, తేది.28-11-2023 ద్వారా తెలియజేసినారు.

ది.09-12-2023న కమీషనరు ఆఫ్ పోలీస్ విజయవాడ వారు లేఖ నెం.సి.నెం.285-1/ SB/S-7/2023 నందు విజయవాడ నగరపాలక సంస్థ వారు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించవలసినదిగా కోరియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ వారు గత కొన్ని సంవత్సరములుగా భవాని దీక్షలు విరమణ సందర్భములో కాంట్రాక్టు కార్మికుల ద్వారా భవాని దీక్షల విరమణ సమయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించటం జరుగుచున్నది. కావున భవాని దీక్షలు విరమణకు ఒక రోజు మందు మరియు విరమణ తరువాత రెండు రోజులు పాటు అనగా మొత్తం ఎనిమిది రోజుల పాటు అనగా ది.02-01-2024 నుండి 09-01-2024 వరకు మొత్తం ఎనిమిది రోజుల పాటు ఇంద్రకీలాద్రి కొండ పైన మరియు కనకదుర్గా నగర్ నందు పనిచేయుటకు రోజుకు రూ.500/- చొప్పున, 300 మంది వర్కర్లను, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.7, తేది.17-1-2022 ప్రకారం అప్కాస్ వర్కర్లకు నెలకు రూ.15,000/-లుగా వేతనం చెల్లించుటకు జరుగుచున్నది. ఈ-ప్రొక్యూర్మెంట్ ద్వారా టెండర్లు పిలిచి కాంట్రాక్టరు ద్వారా నియమించుటకు అందులకు అగు వ్యయం రూ.12,60,000/- (అక్షరాల పన్నెండు లక్షలు ఆరవై వేలు) మాత్రమే కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి అనుమతికి లోబడి గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను ర్యాటిఫై (క్రమబద్దీకరించుటకు) చేయుటకు స్థాయి సంఘం వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(300 మంది వర్కర్లు x రూ.500/- చొప్పున x 8 రోజులు = రూ.12,00,000/- +5% L.S. ఛార్జీలు 60,000/-) = రూ.12,60,000/-)

(ఆర్ సి.ఎఫ్.1-121211/2023 File-2)

6/207- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని వర్క్స్ డివిజన్-1 నందు మంచినీటి కుళాయి కనెక్షన్లకు సంబంధించి నీటి కుళాయి కనెక్షన్లు లేకుండ పన్ను వచ్చుచున్నది అని అర్జీలు వచ్చి ఉన్నవి. గ్రూప్ హౌస్ మరియు కమర్షియల్ బిల్డింగ్ నిర్మాణ సమయంలో బిల్డర్ ద్వారా నిర్మాణ ప్రకారం మళ్లీ నూతన మీటర్ కనెక్షన్ తీసుకొని ఉన్నారు. పాత కనెక్షన్ మీద ఉన్న టాప్ పన్ను తొలగించమని ఉన్నప్పటికి అప్పట్లో ఎటువంటి సమాచారము గాని ఫిర్యాదుగాని చేయలేని కారణమున టాప్ రేట్ టాక్స్ తొలగించలేదు. మీటర్ కనెక్షన్ తీసుకొనుటవలన పాత పన్ను మరియు కొత్త మీటర్ మీదను కలిపి రెండు నీటి పన్నులు వచ్చుచున్నవి. ఈ విధముగా మొత్తము వర్క్స్ డివిజన్-1 నందు 6 అర్జీలు వచ్చినవి. ఈ యొక్క అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించగా మంచినీటి కుళాయి కనెక్షన్ లేకుండా పన్ను వచ్చుచున్నది అని తెలిసియున్నది. మరియు “కుళాయి మేళా” సమయంలో మంచి నీటి కుళాయి కనెక్షన్ వేయకుండా పన్ను మాత్రమే వేసినారు అని తెలిసియున్నది.

ఇందుపై నీటి కుళాయి కనెక్షన్ ను ఆన్లైన్లో తొలగించుటకు ప్రస్తుతం ఉన్న బకాయి మొత్తము చెల్లించిన పిదప మాత్రమే వీలు పడుతుందికానీ నీటి కుళాయి కనెక్షన్ లేకుండా నీటి పన్ను చెల్లించుటకు అర్జీదారులు నిరాకరించియున్నారు.

ఇందు నిమిత్తం పైన తెలిపిన విధంగా వర్క్స్ డివిజన్-1 పరిధిలోని 6 కనెక్షన్ల లో 3 కనెక్షన్లకు సంబంధించి పంపు లేకుండా పన్ను వచ్చుచున్నది మరియు 2 కనెక్షన్ల కి మీటర్ మీద, ట్యాప్ రేట్ మీద రెండు నీటి పన్నులు మరియు 1 కనెక్షన్ కి ఒక్క పంపునకు బదులు 2 పంపులకు డిమాండ్ వచ్చుచున్నది. సదరు వివరములు ఈ క్రింది పట్టికలో తెలియచేయటమైనది.

| S. No. | Division No. | Name and Address of the Petitioner | Assessment No. | Water Tap Connection HSC No. | Date from which water tax is being received | Pending Water Tax Dues in Rs. (as on today) | Remarks |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 48 | Burada Rambabu S/o. (Late) Appla Narasaiah patrudu D.No: 4-3-11/4 | 1073012537 | 1073091174 | 01/06/2004 | 21,468 | No Water tap Connection but levied Water tax in Demand notice |
| 2 | 41 | Jameela Khatoon W/o. Firozkhan 76-2-7A | 1073160023 | 1073018806 | 08/07/2015 | 16,976 | No Water tap Connection but levied Water tax in Demand notice |
| 3 | 38 | Varada lovo Srinivas Ramesh D.no:1-1/6-39 SF A32, Lotus Apartment, Kummaripalem center, Vidhyadharapuram, Vijayawada. | 1073156529 | 1073126126 | 09/01/2021 | 10,959 | He has meter connection but also generating water tap tax. |
| 4 | 55 | SK. Khaleel 8-32-38, Revenue Ward 36, Vijayawada. | 1073031173 | 1073043534 | 03/05/2009 | 15,298 | No Water tap Connection but levied Water tax in Demand notice |
| 5 | 54 | Jafar Baig 8-7-2A , Revenue Ward 40, Vijayawada | 1073028539 | 1073023490 | 01/04/1993 | 28,290 | He has single tap connection but levied for two taps in demand notice |
| 6 | 47 | Balivada Rama Rao Patnayak 5-7/8-56/1 GF-B, , Revenue Ward 31, Vijayawada. | 1073015927 | 1073104153 | 21/01/2006 | 11,556 | He has meter connection but also generating water tap tax. |

కావున పై పట్టికలోని

1) Sl.No.1, 2 & 4 కు నీటి పన్ను బకాయిలను రద్దు చేసి ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు.
2) Sl.No.3 & 6 ప్రస్తుతము ఉన్న మీటర్ కనెక్షన్ కాకుండా ట్యాప్ మీద ఉన్న పన్ను బకాయిను తొలగించి, ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు.
3) Sl.No.5 రెండవ పంపు పన్నుని తొలగించి ఇక పై నీటి పన్ను రాకుండా చేయుటకు.

కావున పై తెలిపిన పట్టిక లోని సీరియల్ నెంబరు 1, 2, 3, 4, 5 & 6 లను ఆమోదించుటకు గాను స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.E6-121698/2023)

7/208- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ దరావతు శ్రీనివాస నాయక్, S/o. డి.బోజ్యా నాయక్ వారికి ఒక సంవత్సర కాలము పాటు అనగా ది.24-12-2022 నుండి 23-12-2023 వరకు రూ.14,25,000/-లు చెల్లించు పద్ధతిపై లీజుకిచ్చుటకుగాను ఆమోదించిన స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2021-2022/109, ది.24-09-2022ను చందవడమైనది.

శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము, లీజుదారుడు అయిన శ్రీ దరావతు శ్రీనివాస నాయక్ లీజు మొత్తము రూ.14,25,000/-లు నెలవారీ క్రమ వాయిదాలలో ఎటువంటి బకాయిలు లేకుండా చెల్లించియున్నారు.

కావున, శిల్కో షోరూం ఎదురుగా గల పార్కింగ్ ప్రదేశము ప్రస్తుత లీజు కాలపరిమితి ది.23-12-2023తో ముగియుచున్నందున, ప్రస్తుతము చెల్లించుచున్న లీజు మొత్తము రూ.14,25,000/-లపై 11.11% అనగా రూ.1,58,318/-లు పెంచి రూ.15,83,318/-లుగా నిర్ణయించి, సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా మరియు మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.3,95,829/-లను (రూ.15,83,318/-లు / 12 నెలలు = రూ.1,31,943/- నెలకు) కాషన్ డిపాజిట్ గా చెల్లించు పద్ధతి పై మరియొక సంవత్సర కాలమునకు అనగా 24-12-2023 నుండి 23-12-2024 వరకు లీజు పొడిగించు విషయములో తగు నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N2-109855/2022 – E.No.8675)

8/209- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అరండల్ మునిసిపల్ కార్పొరేషన్ కాంప్లెక్స్ (AMC Complex) నందలి షాపు నెం.3, 13A, 15, 37A షాపులను లీజుకు కేటాయించుటకు ది.13-12-2023న దినపత్రిక నందు ప్రకటన జారీ చేయగా, షాపు నెం.37Aకి మాత్రమే టెండరు షెడ్యూల్స్ ను ఇద్దరు తీసుకొనియున్నారు. సదరు టెండరు నోటిఫికేషన్ ప్రకారము, ది.21-12-2023న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.37Aకి రెండు చొప్పున టెండర్లు దాఖలు అయినవి. సదరు షాపు నెం.37Aనకు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| 1 | 37A | గడిపూడి అమరయ్య, S/o. జి.వెంకటేశ్వర్లు, డోర్ నెం.77-52-12, పాయకపురం, విజయవాడ-520015. సెల్ నెం.6300938066. | 12,92,544/- | 15,02,001/- | 14,55,000/- | 3,23,136/- | 35,904/- |
| 2 | | వీరంకి రాఘువులు, S/o. వి.శ్రీను, డోర్ నెం.77-2/1-25, దుర్గా బార్ దగ్గర, ప్రకాష్ నగర్, విజయవాడ - 520015. సెల్ నెం.8919423453 | 12,92,544/- | 13,71,999/- | 14,60,000/- | 3,23,136/- | 35,904/- |

అందుపై, సీల్డ్ టెండరు నందు షాపు నెం.37Aనకు శ్రీ గడిపూడి అమరయ్య, S/o. జి.వెంకటేశ్వర్లు గారు ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మొత్తము కంటే అధికముగా రూ.2,09,457/-లు కోట్ చేసియున్నారు.

పై పట్టికలో చూపబడిన షాపు నెం.37Aకు సీల్డ్ టెండరులో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారుడు యొక్క టెండరును ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుడి నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మరియు మొత్తము గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్దతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N3-118412/2023 – E.No.46017)

9/210- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కులో 360 చ.అడుగుల విస్తీర్ణముతో గల తాత్కాలిక షెడ్ ను ఒక సంవత్సరము కాలమునకు లీజుకు ఇచ్చుటకుగాను ది.12-12-2023న ఇచ్చిన టెండరు-కం-బహిరంగ వేలము నోటిఫికేషన్ ననుసరించి ది.27-12-2023న టెండరు-కం-బహిరంగ వేలము టెండరు కమిటీ ఆధ్వర్యములో నిర్వహించడమైనది. సదరు టెండరు-కం-బహిరంగ వేలములో పాల్గొనిన టెండరుదారులు ఆఫర్ చేసిన లీజు మొత్తము మరియు సీల్డ్ టెండర్లు నందు కోట్ చేసిన లీజు మొత్తము యొక్క వివరములు ఈ క్రింది పట్టిక నందు తెలుపబడినవి.

| వ. సెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన అప్ సెట్ వాల్యూ రూ. | సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. |
|---|---|---|---|---|---|
| 1 | Sri Davu Naga Anjaneyulu, S/o. D.Venkateswara Rao, 2329, New Rajeev Nagar, Payakapuram, Vijayawada-520015. Cell No.9490717707. | 1,50,000/- | 1,66,000/- | 1,62,000/- | 37,500/- |
| 2 | Sri Sk.Jilani, S/o. Shaik Abdullah, Plot No.MIG I-II, UDA Colony, Payakapuram, Vijayawada-520015. Cell No.9392687888. | 1,50,000/- | 1,60,000/- | 1,61,000 | 37,500/- |

శ్రీ దావు నాగ ఆంజనేయులు, టెండరుదారుడు సీల్డ్ టెండరు నందు హెచ్చు మొత్తముగా రూ.1,66,000-/లు ఆఫర్ చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ వాల్యూ మొత్తమునకు రూ.16,000-/లు అదనముగా ఆఫర్ చేసియున్నారు. శ్రీ దావు నాగ ఆంజనేయులు పైన తెలిపిన విధముగా హెచ్చు మొత్తము ఆఫర్ చేసినందున రాజీవ్ నగర్ నందలి మునిసిపల్ పార్కు నందు గల తాత్కాలిక షెడ్ ను సంవత్సరమునకు రూ.1,66,000-/లు మరియు అమలులో ఉన్న GST 18% రూ.29,880/-లతో కలిపి రూ.1,95,880/-లు చెల్లించు పద్ధతిపై ఒక సంవత్సర కాలమునకు లీజుకు యిచ్చుటకుగాను అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-120602/2023 – E.No.47906)

10/211- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్ట్మెంట్ వారి U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.21.07.2023 మరియు U.O.Note Rc.E.O.A.No.22/2018, Dt.05.09.2022 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన

పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్ధిక సం. నందు ది.13.10.2023 నుండి ది.11.12.2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్దతిలో ఆమోదము పొందిన అత్యవసర పనులను వర్క్స్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము చేపట్టుట జరిగినది. మొత్తము 60 పనుల వివరములను తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్ డివిజన్-1 ఇంజనీరింగ్ విభాగము ది.13.10.2023 నుండి ది.11.12.2023 వరకు నామినేషన్ పద్దతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 60 పనుల రూ.199.939 లక్షలు వివరములు ప్రియాంబులుకు జతపరచి స్థాయీ సంఘము వారి Ratification ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్.సి.E6-118008/2023)

11/212- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-12-2023 నుండి ది.31-12-2023వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**దీ.10-01-2024వ తేదీ బుధవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

12/213- విజయవాడ నగరపాలక సంస్థ ద్వారా అమలు చేయబడుచున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకములు మరియు అభివృద్ధి కార్యక్రమముల గురించి, ప్రభుత్వము వారిచే చేపడుచున్న వివిధ అభివృద్ధి కార్యక్రమములు ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లను అనుసంధానము చేసుకొనుచూ, మీడియా ద్వారా ప్రజలకు సవివరముగా చేరవేయవలసిన ఆవశ్యకత ఉన్నందున, విజయవాడ నగరపాలక సంస్థ నందు పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పోస్ట్ ఖాళీగా ఉన్నందున, ఆరు నెలలకు గాను కాంట్రాక్టు పద్ధతిపై పి.ఆర్.ఓ.గా పని చేయుటకుగాను, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SCR.No.SC/2023-2024/76, Dt.21.07.2023 ప్రకారము శ్రీమతి రజియా షబీనాను ఆరు నెలలకు గాను కాంట్రాక్టు పద్ధతిపై పి.ఆర్.ఓ.గా పని చేయుటకుగాను నెలకు రూ.40,000/-లు (అక్షరములా నలుబది వేల రూపాయలు మాత్రమే, అందు రూ.30,000/-లు జీతము నిమిత్తము + రూ.10,000/- లు కన్వేయన్సు అలవెన్సు నిమిత్తము) చొప్పున గౌరవ వేతనము చెల్లించుటకు అనుమతించడమైనది.

సదరు స్థాయీ సంఘము వారి తీర్మానము ప్రకారము శ్రీమతి రజియా షబీనాను పి.ఆర్.ఓ.గా కాంట్రాక్టు పద్ధతిపై దీ.24-07-2023 నుండి పని చేయుటకు అనుమతించటమైనది.

శ్రీమతి రజియా షబీనా గారు తమ అర్జీలో తాను దీ.24-07-2023 నుండి పి.ఆర్.ఓ. గా పని చేయుచున్నానని దీ.23-01-2024తో 6 నెలల కాలము పూర్తి అగుచున్నందున మరొక 6 నెలలు పొడిగించవలసిందిగా కోరియున్నందున, శ్రీమతి రజియా షబీనా వారి సేవలు నగరపాలక సంస్థకు అవసరమైనందున వారిని మరలా ఆరు నెలల కాలము దీ.24.01.2024 నుండి నెలకు రూ.40,000/-లు చెల్లించు పద్ధతిపై పొడిగించు విషయములో స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచూ వ్రాసిన ఆఫీసు వారి సూచనను చదవడమైనది.

(C1-149354/09 – E.No.-115315)

13/214- M/s. ఏఎస్ ఎకో మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్, విజయవాడ వారు నగరపాలక సంస్థ, విజయవాడ పరిధిలో ప్రస్తుతం ఉన్న రెండు గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లు అనగా అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నందు ప్లాస్టిక్ వేస్ట్ ను రీసైకిల్ మరియు రీయూజ్ చేయుటకు మెటీరియల్ రికవరీ ఫెసిలిటిని ఏర్పాటు చేయగలవారమని తమ లేఖ తేది.26-10-2023 నందు ప్రతిపాదన సమర్పించినారు.

ఈ సదుపాయం ఏర్పాటుకు ప్రధాన ఉద్దేశ్యము నగరపాలక సంస్థ పరిధిలో ఉత్పత్తి అవుతున్న పొడి చెత్త నందు ఉన్న ప్లాస్టిక్ వ్యర్ధములు తిరిగి ఉపయోగించుటకు వీలు అగు పదార్ధములను సేకరించి వాటిని విడగొట్టి డిస్పోసల్ చేయుట జరుగును. దీనికి అవసరమగు ట్రైనింగ్ విడగొట్టుట, సేకరించుట మొదలగు వాటికి అగు ఖర్చును M/s. ఏఎస్ ఎకో మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్, విజయవాడ వారు భరించును.

అట్లు సేకరించిన ప్లాస్టిక్ వ్యర్ధములకు 1 కేజికి రూ.1/- చొప్పున 3 నెలలకు ఒకసారి నగరపాలక సంస్థకు చెల్లించుదమని, అందుకు గాను సరియైన ప్రదేశము మరియు ఇతర సౌకర్యములు కోరియున్నారు. కావున M/s. ఏఎస్ ఎకో మేనేజ్మెంట్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్,

విజయవాడ వారికి అజిత్ సింగ్ నగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ మరియు ఆటోనగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నందు రాబోయే సంవత్సర కాలమునకు ప్లాస్టిక్ వ్యర్థాలు రికవరీ ఫెసిలిటీని ఏర్పాటు చేయుటకు మరియు తిరిగి ఉపయోగించుటకు అనుమతి మరియు ఆమోదము కొరకు తయారుచేసిన ప్రియాంబులును స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.వి1-119677/2023)

14/215- విజయవాడ నగరపాలక సంస్థ నందు M/s.Jai Construction వారికి సంబంధించిన ఖాళీ స్థల పన్ను అసెస్మెంట్ నెంబర్ 1073249755, వార్డు నెంబర్ 1 గుణదల వారు కోరినట్లు 63,257.20 చ.గలకి సబ్ రిజిస్టర్, విజయవాడ వారు ఇచ్చిన మార్కెట్ వాల్యూ ననుసరించి చ.గ.నికి రూ.15,400/- పై 0.05% మరియు 8% లైబ్రరీ సెస్ చొప్పున అర్ధ సంవత్సరమునకు ఖాళీ స్థల పన్ను రూ.26,31,482/-ను విధించడమైనది.

సదరు M/s.Jai Construction వారికి సంబంధించి 71535.20 చ.గ.ల ఖాళీ స్థలము పై ప్రభుత్వం వారి మెమో నెంబర్ 509971/A2/2017 MA&UD Department, Dt.07/12/2017 ను అనుసరించి 8,248.00 చ.గలకి High Voltage Lines ఉన్నందుకు పన్ను మినహాయింపు ఇచ్చుచు 63,257.20 చ.గలకు మాత్రమే ఖాళీ స్థల పన్ను విధించడమైనది.

ఇందుపై సదరు సంస్థ వారు రూ.1,57,88,892/-లు చెక్ నెంబర్ 434773, dt.05/12/2022 ఆస్థి పన్ను బకాయిలు 30/09/2021 వరకు చెల్లించుచూ ప్రభుత్వం వారి మెమో ననుసరించి ఖాళీ స్థల పన్నును అదనముగా మినహాయింపు కోరుచూ విధించియున్న ఖాళీ స్థల పన్నును తగ్గించవలసినదిగా కోరియున్నారు.

సదరు విషయముపై Chief City Planner, Town Planning Section వారికి ప్రభుత్వం వారి మెమోను పరిశీలించవలసినదిగా కోరటమైనది. వారి రిమార్క్కుల ననుసరించి మొత్తము 12,667.00 చ.గలకు సంబంధించి High Voltage Lines, 60" చ.అడుగుల మునిసిపల్ రోడ్ మరియు 100" చ.అడుగుల ఇన్నర్ రింగ్ రోడ్లకు కేటాయించుచూ పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా మరియు 58867.98 చ.గలకి ఖాళీ స్థల పన్ను విధించవలసినదిగా తెలియజేసియున్నారు.

కావున M/s.Jai Constructions వారికి మొత్తము ఆస్థి 71535.20 చ.గలుపై 12,667.00 చ.గ.లకు సంబంధించి High Voltage Lines, 60" చ.అడుగుల మునిసిపల్ రోడ్ మరియు 100" చ.అడుగుల ఇన్నర్ రింగ్ రోడ్లకు కేటాయించుచూ పన్ను మినహాయింపు ఇచ్చుటకు మరియు 58,867.98 చ.గలకు అర్ధ సంవత్సరపు ఖాళీ స్థల పన్ను సుమారుగా రూ.24,47,731/-లు 01-04-2019 నుండి విధించవలసిందిగా కోరటమైనది. కావున మొదటి ఖాళీ స్థలపు పన్ను రూ.26,31,482/- మరియు ప్రస్తుత మినహాయింపు ప్రతిపాదించిన ఖాళీ ఆస్థి పన్ను రూ.24,47,731/- పై ప్రతి అర్ధ సంవత్సరమునకు రూ.1,83,751/-లు తగ్గుచున్న విషయము పై స్థాయి సంఘము ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన చదవటమైనది.

(Rc.No.A8-121637/2021)

15/216- గౌరవ 40వ డివిజన్ కార్పొరేటర్ గారు మరియు గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలో ఉన్న 40వ డివిజన్ లోని ఆకుల రాజేశ్వరరావు మిల్ రోడ్డు మరియు యామల అంకయ్య క్రాస్ రోడ్డు నకు సిమెంట్ రోడ్డు నిర్మించవలసినదిగా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు SSR 2023-24 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.49,00,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 40వ డివిజన్ లోని ఆకుల రాజేశ్వరరావు మిల్ రోడ్డు మరియు యామల అంకయ్య క్రాస్ రోడ్డు నకు సిమెంట్ రోడ్డు నిర్మించుట గురించి.<br>రోడ్ పొడవు : 415.00mt<br>వెడల్పు : 6.00mt | 49.00 |
| | మొత్తము | 49.00 |

అంచనా విలువ రూ.49,00,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-125466/2023)

16/217- గౌరవ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వెలంపల్లి శ్రీనివాస రావు గారు విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని 45వ డివిజన్ లోని లక్ష్మీనగర్ క్రాస్ రోడ్స్ నందు BT రోడ్డు నిర్మించుటకు అంచనాలు తయారు చేయవలసినదిగా ఆదేశించినారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2022-23 రేట్ల ప్రకారము రూ.30,46,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 45వ డివిజన్ లో లక్ష్మీనగర్ క్రాస్ రోడ్స్ నందు BT రోడ్డు నిర్మించుట గురించి.<br>రోడ్ పొడవు : 405.00mt | 30.46 |
| | మొత్తము | 30.46 |

అంచనా విలువ రూ.30,46,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు మరియు జనరల్ బడ్జెట్ నందు చెల్లించుటకు అనుమతి కొరకు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.

(Rc.E6-105798/2023)

17/218- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 24వ డివిజన్ గిరిపురం నందు గల ఏ.యస్. రామారావు రోడ్డు ఈట్ స్ట్రీట్ గేట్ నెం.4 నుండి విశాలాంధ్ర జంక్షన్ రోడ్డు వరకు గల BT surface రోడ్ పాడై ఉన్నందున వాహనములు మరియు బస్సులు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నది. సదరు రోడ్డు కమర్షియల్ ప్రాంతము నందు ఉండుట వలన అధిక ట్రాఫిక్ తీవ్రత కలిగియున్నందున స్థానిక ప్రజల ఫిర్యాదుపై వైస్ చైర్మన్ ప్రణాళికా సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు శాసన సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం, శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు సదరు రోడ్డును అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకోవలసినదిగా కోరియున్నారు. మరియు ఈ రోడ్ ఇందిరాగాంధి స్టేడియం నకు అనుసంధానమై ఉన్నందున స్టేడియం నందు తరచుగా జరుగు వీవీఐపీ ప్రోగ్రాములకు VIP లు రాకపోకలు సాగించు మార్గమై వున్నది.

కావున సదరు రోడ్ నకు BT surface లేయర్ వేయుటకు గాను 2023-24 SoRను అనుసరించి ప్రతిపాదన, అంచనా ఖర్చు తయారు చేయబడినది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Improvment of BT Surface Road from Eat Street from Gate No.4 to Red Circle & AS Rama rao Road from Red Circle to Visalandhra Junction in 24th Division. | 49.50 |

పైన తెలుపబడిన పనికి గాను సాధారణ నిధుల నుండి రూ.49.50 లక్షలు పరిపాలన మంజూరు చేయవలసిందిగా స్టాండింగ్ కమిటీ వారిని కోరడమైనది.

(Rc.E11-100331/2024)

18/219- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/-లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు మరియు U.O. Note. Rc.E.O.A.No.22/2018, Dt.09.08.2023 ద్వారా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయీ సంఘము వారి Ratification తీసుకొనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొందిన తేది.01.12.2023 నుండి 31-12-2023 వరకు రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 11 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2023-24 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరు ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది తేది.01.12.2023 నుండి 31-12-2023 వరకు నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 11 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

(ఆర్ సి.E11-100340/2024)

19/220- విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 32వ డివిజన్ లో గల రామలింగేశ్వర పేట మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాకులు వేయవలసినదిగా గౌరవ విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు కోరడమైనది మరియు 32వ డివిజన్ కార్పోరేటర్ గారి ప్రతిపాదన ది.31.07.2023న జరిగిన కౌన్సిల్ సమావేశములో C.R.నెం.192/263 నందు కౌన్సిల్ వారు ఆఫీసు వారు పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించినారు.

రామలింగేశ్వర పేట రోడ్డు అయోధ్యానగర్ మరియు బసవతారకనగర్ ప్రజలకు ప్రధాన రహదారి మరియు సదరు రోడ్డుకు గల షోల్డర్ లు వెడల్పుగా ఉండుటవలన భవిష్యత్తులో రోడ్డు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడుటకు రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాకులు వేయవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున సదరు పని నిమిత్తం రామలింగేశ్వర పేట మెయిన్ రోడ్డుకు ఇరువైపులా పేవర్ బ్లాకులు వేయుట కొరకు రూ.38.86 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing precast interlocking paver blocks to Ramalingeswara peta main road from Ganganamma temple to Bismilla chicken center in 32nd Divisioin. | 38.86 |

కావున పైన తెలుపబడిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందు ఉంచడమైనది.

(Rc.E11-117126/2023)

20/221- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 58వ డివిజన్ నందలి అజిత్ సింగ్ నగర్ లోని కృష్ణా హోటల్ సెంటర్ రోడ్డు మరియు RTC బస్సు రూట్ అనగా (నున్న-నూజివీడు రోడ్డు నుండి కృష్ణా హోటల్ జంక్షన్ వరకు) పాడైనందున, ఈ రోడ్డు నందు నివసించు ప్రజలు, ప్రయాణీకులు బాగా ఇబ్బందులకు గురి అగుచున్నారు మరియు సదరు రోడ్డు నందు గల రోడ్డు మార్జినులు ఆక్రమణకు గురి అగుచున్నందున, అచ్చట ప్రజల అభ్యర్ధన పై గౌ॥ శ్రీ మల్లాది విష్ణు వర్ధన్ గారు, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు & వైస్ చైర్మన్, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు మరియు శ్రీమతి అవుతు శ్రీశైలజా రెడ్డి, డిప్యూటీ మేయర్ & 58వ డివిజన్ కార్పోరేటర్, సదరు రోడ్డు ఆక్రమణకు గురి కాకుండా వెడల్పు చేసి అభివృద్ధి పరచవలసినదిగా కోరియున్నారు. కావున ఈ రోడ్డు ను వెడల్పు చేసి ఇరువైపులా బి.టి. సర్ఫేసు వేసి అభివృద్ధి చేయుటకు రూ.49.87 లక్షల అంచనా ఖర్చుతో ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Widening and Improvement of BT Road with hot mix process to the Krishna hotel center road (RTC bus Route) from Nunna-Nuzvid Road to Krishna Hotel road junction in AjithSinghnagar, 58th Division. | 49.87 |

కావున, పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు చేయుటకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.

(Rc.No.E11-100330/24)

21/222- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలో ట్రాఫిక్ పోలీసుల రికార్డుల ప్రకారం మూడు ప్రాంతాలు బ్లాక్ స్పాట్లు అనగా తరచుగా యాక్సిడెంట్లు జరుగు ప్రాంతముగా గుర్తించబడినవి. వాటిలో భాగంగా సాంబమూర్తి రోడ్డులోని డి-మార్ట్, బి.ఆర్.టి.యస్ రోడ్డు లోని శారదా కాలేజి కూడలి మరియు మధురానగర్ కూడలి ప్రాంతాలలో సుప్రీమ్ కోర్టు కమీటీ ఆదేశాల మేరకు బ్లాక్ స్పాట్ కమిటీ సదరు మూడు బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో గమనించి అక్కడ యాక్సిడెంట్లు జరగడానికి గల కారణాలను మరియు వాటిని నియంత్రించడానికి చేపట్టవలసిన జాగ్రత్తలు గుర్తించడం జరిగినది.

కావున సదరు పని నిమిత్తం సాంబమూర్తి రోడ్డులోని డి-మార్ట్, బి.ఆర్.టి.యస్ రోడ్డు లోని శారదా కాలేజి కూడలి మరియు మధురానగర్ కూడలి ప్రాంతాలలో రోడ్డు సేఫ్టి జాగ్రత్తలు అనగా డైరెక్షన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, సోలార్ బ్లింకర్లు మరియు రోడ్డు మార్కింగులు ఏర్పాటు చేయుట కొరకు రూ.45.35 లక్షలతో అంచనాలను తయారు చేయడమైనది.

| S. No. | Name of the Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing Road safely measures at Block spots located at D-mart in Sambamurthy Road, BRTS Sarada College junction and Madhuranagar junction in Works Division-II. | 45.35 |

కావున, పైన తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన ఆమోదం కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-123094/2023)

22/223- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 పరిధిలో ఉన్న కృష్ణలంక, బాలాజీ నగర్ మరియు పటమట ప్రాంతం లోని భూగర్భ డ్రైనేజీ లైన్లు పూడికల వలన తరుచూ మ్యాన్ హోల్స్ పొంగుతూ సదరు ప్రాంత ప్రజలకు దుర్వాసన మరియు అనారోగ్యమునకు కారణం అగుచున్నవి.

కావున సదరు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఉన్నత అధికారులు ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయగా ప్రస్తుతం ఈ ప్రాంతాలలోని భూగర్భ డ్రైనేజీ లైన్లు పూడికతో నిండి వుండుట గమనించి పైన తెలిపిన లైన్లను నగరపాలక సంస్థ Airtech వాహనాలతో ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కరించుటకు వీలుపడలేదు.

ఇందు నిమిత్తము ఉన్నత అధికారుల ఆదేశములను అనుసరించి భూగర్భ డ్రైనేజీ ట్రంక్ మరియు బ్రాంచ్ లైన్లను ప్రైవేట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా పూడికలు తొలగించుటకు గాను అంచనాలను తయారు చేయగా రూ.44.90 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Cleaning of Sewer Trunk mains, Branches and manholes in Krishnalanka, Balaji nagar and Patamata in Works Division-III area. | 44.90 |
| Total | | 44.90 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.44.90 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-100234/2023)

23/224- విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -3 పరిధిలో ఉన్న ఏలూరు రోడ్, కరెన్సీ నగర్, గాయత్రీనగర్, లక్ష్మీనగర్, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ, మాచవరం ఏరియా, మారుతీ నగర్ ఏరియా, వెటర్నరి కాలనీ, బ్యాంక్ కాలనీ మరియు గుణదల ప్రాంతంలోని భూగర్భ డ్రైనేజీ లైన్లు పూడికల వలన తరుచూ మ్యాన్ హోల్స్ పొంగుతూ సదరు ప్రాంత ప్రజలకు దుర్వాసన మరియు అనారోగ్యమునకు కారణం అగుచున్నవి.

కావున సదరు ప్రాంత ప్రజల కోరిక మేరకు ఉన్నత అధికారులు ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేయగా ప్రస్తుతం ఈ ప్రాంతాలలోని భూగర్భ డ్రైనేజీ లైన్లు పూడికతో నిండి వుండుట గమనించి పైన తెలిపిన లైన్ల ను నగర పాలక సంస్థ Airtech వాహనాలతో ఎంత ప్రయత్నించినా సమస్య పరిష్కరించుట వీలుపడలేదు.

ఇందు నిమిత్తము ఉన్నత అధికారుల ఆదేశములను అనుసరించి భూగర్భ డ్రైనేజీ ట్రంక్ మరియు బ్రాంచ్ లైన్లను ప్రైవేట్ కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా పూడికలు తొలగించుటకు గాను అంచనాలను తయారు చేయగా రూ.49.90 లక్షలు వచ్చియున్నది. కావున పైన తెలిపిన పనికి అగు వ్యయము విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No. | Name of the work | Est. Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Cleaning of Sewer Trunk mains, Branches and manholes in Eluru road, Currency Nagar, Gayathri Nagar, Lakshmi Nagar, Municipal Employees Colony, Machavaram, Maruthi Nagar, Bank colony, Veterinary Colony and Gunadala, AE-5 Section, in Works Division III area. | 49.90 |
| | Total | 49.90 |

కావున పైన తెలుపబడిన పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా పనిని చేయుటకుగాను అంచనా వ్యయము రూ.49.90 లక్షలు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచటమైనది.

(Rc.EE-III-100234/2023)

24/225- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ లో విజయలక్ష్మి కాలనీ రోడ్ నెం.3 మరియు రామచంద్ర నగర్, పుల్లయ్య రోడ్ మరియు బండి టవర్ల క్రాస్ రోడ్లకు CC రోడ్డు వేయాలని డివిజన్ కో-ఆప్షన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ అథారిటీని అభ్యర్థించారు. రోడ్డు పూర్తిగా పాడైపోవుట వలన వర్షాకాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్ల లో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది.

ఇందు నిమిత్తం 3వ డివిజను కో-ఆప్షన్ మెంబర్ గారు విజయలక్ష్మి కాలనీ రోడ్ నెం.3 మరియు రామచంద్ర నగర్, పుల్లయ్య రోడ్ మరియు బండి టవర్ల క్రాస్ రోడ్లకు CC రోడ్డు వేయవలసిందిగా కమీషనరు గారినీ, మేయరు గారినీ కోరియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No. | Name of the Work | Est. Amount (Rs. in lakhs) |
|---|---|---|
| 1 | Providing C.C Road to Internal Road No.3 from Mahanadu Road in Vijaya Lakshmi Colony and Rama Chandra Nagar Pullaiah Road and Bandi Towers in 3rd division. | 38,07,000.00 |

కావున, పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.38,07,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE3/100338/2024)

25/226- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో వున్న 3వ డివిజన్ లో కనకదుర్గా నగర్ క్రాస్ రోడ్లు 5,7,8 (పి), 14 & 18 (పి) బ్యాలెన్స్ అంతర్గత రోడ్ల కోసం బి.టి రోడ్లను వేయాలని డివిజన్ కో-ఆప్షన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ అథారిటీని అభ్యర్థించారు. రోడ్డు పూర్తిగా పాడైపోవుట వలన వర్షాకాలములో నీరు నిల్వ వుండి ఆ రోడ్ల లో నివసించే ప్రజలకు అసౌకర్యముగా వున్నది. దీని కారణంగా పాదచారులకు మరియు ఆ రహదారి గుండా వెళుతున్నప్పుడు వాహనాల రాకపోకలకు చాలా ఇబ్బంది ఏర్పడుతున్నది. డివిజన్ కో-ఆప్షన్ సభ్యులు ఇచ్చిన ప్రాతినిధ్యం ఆధారంగా ఎగ్జిక్యూటివ్ అథారిటీ కనక దుర్గా నగర్ అంతర్గత క్రాస్ రోడ్ల కోసం బి.టి రోడ్లు వేయడానికి తక్షణమే అంచనా సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసారు.

ఇందు నిమిత్తం కో-ఆప్షన్ మెంబర్ గారు 3వ డివిజన్ లో కనక దుర్గా నగర్ క్రాస్ రోడ్లు 5,7,8 (పి), 14 & 18 (పి) బ్యాలెన్స్ అంతర్గత రోడ్ల కోసం బి.టి రోడ్లు వేయవలసిందిగా కమీషనరు గారినీ, మేయరు గారినీ కోరియున్నారు.

కావున ఎగ్జిక్యూటివ్ అధికారివారి ఆదేశములను అనుసరించి సిమెంట్ రోడ్డు వేయుటకు గాను అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| S. No. | Name of the Work | Est. Amount (Rs. in lakhs) |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot Mix process to Internal Roads 5,7,8(p), 14 & 18 (p) at kanaka Durga Nagar area in 3rd division. | 32,70,000.00 |

కావున, పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ.32,70,000/-లను విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు ఆమోదం కోరుచూ వ్రాసిన ప్రియాంబులును స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.
(Rc.EE3/100339/2024)

26/227- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం (IGMC Stadium Complex) నందలి షాపు నెం.35, 37, 38, 42 & 46 షాపులను లీజుకు కేటాయించుటకు ది.23-12-2023న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.06-01-2024న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా షాపు నెం.35, 42 & 46లకు టెండర్లు దాఖలు అయినవి మరియు షాప్ నెం.37 & 38లకు టెండర్లు దాఖలు కాబడియుండలేదు. షాపు నెం. 35, 42 & 46లకు నిర్వహించిన బహిరంగ వేలము వివరములు, షాపుల వారీగా ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ మరియు టెండరుదారులు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరులో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 35 | Varre Venkata Apparao, S/o Satyanarayana, D.No.33-16-4, Ramanadham Street, Mogalrajpuram, Vijayawada-520010. | 5,58,324/- | 5,69,000/- | 5,77,000/- | 1,39,581/- | 15,509/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | Ariga Sasi Vamsi, S/o A.Sreenivas Kumar, D.No.11-286, Komala Nagar, Challapalli, Krishna-521126. Cell No.9494435758. | 5,58,324/- | 5,71,000/- | 5,75,000/- | 1,39,581/- | 15,509/- | 2వ టెండరుదారుడు |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 42 | Gudivada Venugopala Swamy, S/o G.Sitaramaiah, D.No.2-85-2, Sivalayam Street, Pedagonnuru, Chinatummidi, Krishna-521329. Cell No.9494573737. | 5,58,324/- | 5,71,000/- | 5,75,000/- | 1,39,581/- | 15,509/- | హెచ్చు టెండరుదారుడు |
| 4 | | Battula Saicharan, S/o B.Subbarao, D.No.20-7-33, 1st lane Lotus Land Mark, Santhi Nagar, Vijayawada. Cell No.9848067820 | 5,58,324/- | 5,69,000/- | 5,74,000/- | 1,39,581/- | 15,509/- | 2వ టెండరుదారుడు |
| 5 | 46 | Varre Bala Eswar, S/o V.V.Appa Rao, D.No.54-12-22, Near Donbosco School, Auto Nagar Colony, Vijayawada-520007. Cell No.9553075555. | 5,58,324/- | 5,70,000/- | 5,80,500/- | 1,39,581/- | 15,509/- | హెచ్చు టెండరుదారుడు |
| 6 | | Shaik Anvar, S/o Shaik Ameer, D.No.7-157, Nunna, Vijayawada Rural-521212. Cell No.7893275130 | 5,58,324/- | 5,72,000/- | 5,79,000/- | 1,39,581/- | 15,509/- | 2వ టెండరుదారుడు |

ఇందుపై, బహిరంగ వేలము నందు షాపు నెం.35నకు శ్రీ వర్రే వెంకట అప్పారావు రూ.5,77,000/-లతో, షాపు నెం.42నకు శ్రీ గుడివాడ వేణుగోపాలస్వామి రూ.5,75,000/-లతో మరియు షాపు నెం46నకు శ్రీ వర్రే బాలఈశ్వర్ రూ.5,80,500/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

కావున, పై పట్టికలో చూపబడిన షాపులకు బహిరంగ వేలములో ఆఫీసు వారు నిర్ణయించిన ధరావత్తునకు హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారుల యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, సదరు టెండరుదారుల నుండి బ్యాలెన్సు గుడ్ విల్ మొత్తము మరియు గుడ్ విల్ పై GST @ 18% మరియు 6 నెలల అద్దెను అనగా రూ.15,509/- X 6 నెలలు =రూ.93,054/-లు సెక్యూరిటీ డిపాజిట్ గాను, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ఒక షాపునకు రూ.15,000/-ల చొప్పున వసూలు చేసిన తదుపరి అమలులో వున్న GST రేట్లతో కలిపి, Column No.8లో చూపబడిన నెలసరి అద్దె చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-102034/2021 – E.No.49786)

27/228- ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (FAC) APCO వారు సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ నందు గతంలో లీజుకు కేటాయించిన షాపు నెం.14తో పాటుగా మరలా ఖాళీగా ఉన్న షాపు నెం.12 & 13లను APCO వారికి కేటాయింపు చేయవలసినదిగాను మరియు

గతంలో కేటాయించిన బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందు షాపు నెం.9 యొక్క లీజు రద్దు పరచవలసినదిగా కోరినారు.

ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (FAC) ఆప్కో వారికి G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 ప్రకారము సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి 139.10 చ.అడుగుల (10.7' X 13') విస్తీర్ణముతో షాపునెం.14, అద్దె రూ.2,087/-లతో మరియు బ్రహ్మానంద రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి 183.75 చ.అడుగుల (10.5' X 17.5') విస్తీర్ణముతో షాపు నెం.9, అద్దె రూ.2,757/-లతో అక్టోబర్-2023 నుండి అద్దె వసూలు చేయు పద్ధతిపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం. SC/2023-2024/111, ది.21-09-2023 ప్రకారము లీజుకు కేటాయించడమైనది.

సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ నందలి 139.10 చ.అడుగుల (10.7' X 13') విస్తీర్ణముతో షాపు నెం.12&13 షాపులు ఖాళీగా ఉన్నవి.

ప్రభుత్వము వారు G.O.Ms.No.37, Finance (FMU-TR&B) Department, dt.07-03-2016 నందు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయములు ప్రైవేటు బిల్డింగ్ లలో ఏర్పాటు చేసుకొను సందర్భములో చెల్లించవలసిన అద్దెను విజయవాడ ప్రాంతములో చదరపు అడుగునకు రూ.15/-లు చెల్లించవలసినదిగాను మరియు ప్రతి రెండు సంవత్సరముల లీజు కాలము తదుపరి కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో చెల్లించవలసినదిగా ఉత్తర్వులు జారీ చేసినారు.

సదరు కాంప్లెక్స్, షాపు నంబర్లు, విస్తీర్ణము, నెలసరి అద్దె వివరములు ఈ దిగువ చూపడమైనది.

| వ. నెం. | కాంప్లెక్స్ యొక్క పేరు | షాపు నెం. | విస్తీర్ణము చ.అ,లలో | చ.అడుగుకు రేటు రూ.లలో | నెలసరి అద్దె రూ.లలో |
|---|---|---|---|---|---|
| 1. | సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ | 12 | 139.10 (10.7' X 13') | 15/- | 2,087/- |
| 2. | | 13 | 139.10 (10.7' X 13') | 15/- | 2,087/- |

కావున, ది వైస్-ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ (FAC) ఆప్కో వారు కోరిన ప్రకారము, సాయిబాబా టెంపుల్ రోడ్ కమర్షియల్ కాంప్లెక్స్ లోని షాపు నెం.12&13లను నామమాత్రపు అద్దెపై అనగా చ.అడుగునకు రూ.15/-లు చెల్లింపు పద్ధతిపై జనవరి-2024 నుండి లీజు కేటాయించుటకు మరియు ప్రతి రెండు సంవత్సరముల తదుపరి కొనసాగుచున్న అద్దెపై 5% పెంపుదలతో, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము అద్దె వసూలు చేయుటకు మరియు బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ నందలి 183.75 చ.అడుగుల (10.5' X 17.5') విస్తీర్ణముతో కేటాయించిన షాపు నెం.9 యొక్క లీజును రద్దు పరచు విషయమై స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N5-114421/2023 – E.No.42822)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీమతి కె.వసంత లక్ష్మి, బి.కామ్.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ చైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**<u>తేది: 10-01-2024</u>**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.10-01-2024 బుధవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**<u>ది.10-01-2024న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు</u>**

| | |
|---|---|
| 1/202 | ధృవీకరించడమైనది. |
| 2/203 | తిరస్కరిస్తూ టెండర్లను రద్దు చేయడమైనది. |
| 3/204 | ఆమోదించడమైనది. |
| 4/205 | ర్యాటిఫై చేయడమైనది. |
| 5/206 | ర్యాటిఫై చేయడమైనది. |
| 6/207 | ఆమోదించడమైనది. |
| 7/208 | వాయిదా వేయడమైనది. |
| 8/209 | ఆమోదించడమైనది. |
| 9/210 | ఆమోదించడమైనది. |
| 10/211 | ర్యాటిఫై చేయడమైనది. |
| 11/212 | రికార్డు చేయడమైనది. |
| | <u>అదనపు అంశములు:</u> |
| 12/213 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 13/214 | ఆమోదించడమైనది. |
| 14/215 | ఆమోదించడమైనది. |
| 15/216 | ఆమోదించడమైనది. |
| 16/217 | ఆమోదించడమైనది. |
| 17/218 | ఆమోదించడమైనది. |
| 18/219 | ర్యాటిఫై చేయడమైనది. |
| 19/220 | ఆమోదించడమైనది. |
| 20/221 | ఆమోదించడమైనది. |
| 21/222 | ఆమోదించడమైనది. |
| 22/223 | ఆమోదించడమైనది. |
| 23/224 | ఆమోదించడమైనది. |
| 24/225 | ఆమోదించడమైనది. |
| 25/226 | ఆమోదించడమైనది. |
| 26/227 | ఆమోదించడమైనది. |
| 27/228 | ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 11 / 812 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.12.2023 నుండి 31.12.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు (1)

| వ. సెం. | వివరములు | 1.12.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.12.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 8,99,53,573 | 16,82,43,271 | 25,81,96,844 | 18,50,48,568 | 7,31,48,276 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 4,64,75,752 | | 4,64,75,752 | | 4,64,75,752 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 19,30,01,651 | 17,62,68,302 | 36,92,69,953 | 15,70,82,630 | 21,21,87,323 |
| 3 | అమృత్ పథకము | 0 | 0 | 0 | 0 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 8,44,55,330 | 0 | 8,44,55,330 | 0 | 8,44,55,330 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 198,02,02,919 | 0 | 198,02,02,919 | 0 | 198,02,02,919 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,45,703 | 0 | 4,45,703 | 0 | 4,45,703 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,48,274 | 0 | 4,48,274 | 0 | 4,48,274 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 2,14,367 | 0 | 2,14,367 | 0 | 2,14,367 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,41,020 | 0 | 2,41,020 | 0 | 2,41,020 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,07,49,775 | 0 | 1,07,49,775 | 0 | 1,07,49,775 |
| 6 | రే (RAY) | 1,13,91,370 | 0 | 1,13,91,370 | 0 | 1,13,91,370 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 8,16,65,307 | 0 | 8,16,65,307 | 5,32,784 | 8,11,32,523 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 13,49,731 | 0 | 13,49,731 | 0 | 13,49,731 |
| 10 | లబ్దిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 35,06,967 | 0 | 35,06,967 | | 35,06,967 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,32,890 | 0 | 2,32,890 | 0 | 2,32,890 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1.12.2023 నుండి 31.12.2023 వ తేది వరకు జమ ఖర్చు వివరములు

| వ. నెం. | వివరములు | 1.12.2023 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31.12.2023 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 11,712 | 0 | 11,712 | 0 | 11,712 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైఓవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 16,73,655 | 0 | 16,73,655 | 0 | 16,73,655 |
| 19 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 7,92,360 | 0 | 7,92,360 | 0 | 7,92,360 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | వై.ఎస్.ఆర్. హౌసింగ్ | 0 | 0 | 0 | 0 | 0 |
| 29 | అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) | 0 | 0 | 0 | 0 | 0 |
| 30 | టిడ్కో ఇళ్ళు నిమిత్తము వసూలు చేయబడిన బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ తిరిగి చెల్లించు నిధులు | 0 | 0 | 0 | 0 | 0 |
| 31 | కాపు కార్పోరేషన్ నిధులు | 23,01,525 | | 23,01,525 | | 23,01,525 |
| 32 | దుర్గగుడి అభివృద్ధి నిధులు | 27,62,609 | | 27,62,609 | | 27,62,609 |

| 1.12.2023 నుండి 31.12.2023 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3) | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 15,64,39,697 |
| 2 | ఇతర పన్నులు | 4,99,49,851 |
| 3 | వృత్తి పన్ను | 1,87,72,773 |
| 4 | ట్రాన్స్ఫర్ డ్యూటీ | 4,78,84,584 |
| 5 | ఇతరములు | 7,14,64,668 |
| | మొత్తం | 34,45,11,573 |
| | ఖర్చులు | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 11,55,46,897 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 29,87,834 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,35,200 |
| 4 | జీత భత్యములు | 1,51,99,699 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 21,38,455 |
| 6 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 4,87,023 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 55,23,686 |
| 8 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి చెల్లింపులు | 10,98,602 |
| 9 | వాహనముల అద్దె చెల్లింపులు | 8,49,790 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 2,39,394 |
| 11 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 28,67,411 |
| 12 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 13,20,230 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 2,15,766 |
| 14 | హెల్త్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,41,844 |
| 15 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 21,265 |
| 16 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,16,466 |
| 17 | యు. సి. డి. సెక్షన్ "సీ" బిల్లులు | 31,50,500 |
| 18 | అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్ ) సెక్షన్ "సీ" బిల్లులు | 1,86,200 |
| 19 | "సి" సెక్షన్ "సీ" బిల్లులు | 10,000 |
| 20 | టెలిఫోన్ బిల్లులు | 2,62,004 |
| 21 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 85,20,124 |
| 22 | పెట్రోల్ కొనుగోలు | 10,02,545 |
| 23 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,41,205 |
| 24 | ఎక్స్ గ్రేషియా చెల్లింపు | 4,00,000 |
| 25 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 20,52,800 |
| 26 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ కరెంట్ బిల్లులు | 2,93,928 |
| 27 | పి ర్ ఓ గౌరవ వేతనము | 39,700 |
| 28 | యస్.బి.ఐ.లోన్ వడ్డీ చెల్లింపులు | 1,84,00,000 |
| | మొత్తము | 18,50,48,568 |

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల డిసెంబర్ 2023 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు (4) | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ.)** |
| 1 | ఎ పి సి ఓ ఎస్ ద్వారా వేతనములు | 7,86,19,842 |
| 2 | LTCC వారికి చెల్లింపులు | 7,66,00,425 |
| 3 | డిజిటల్ క్లాసు రూమ్ కొరకు చెల్లింపులు | 8,39,816 |
| 4 | పేపర్ బిల్ చెల్లింపులు | 10,22,547 |
| | **మొత్తము** | **15,70,82,630** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ, 8/1/24
విజయవాడ నగరపాలక సంస్థ.

08/01/24
M3

Md
sup i/c
08/01/24